RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి

నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ

పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు

ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,

మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006

9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 09 పేజీలు - 05 వెల - 04/- బుధవారం 2 అక్టోబర్ 2024

# గ్రీన్ ఎనర్జీ హబ్ గా రాయలసీమ

- ఆ 21 మంది ఎంపీలే రాష్ట్రానికి సంజీవని. ● దీపావళికి మూడు సిలిండర్లు
- మహిళలకు చంద్రబాబు కానుక. ● త్వరలో మద్యం పాలసీ అమలు
- పుచ్చకాయల మాడ గ్రామంను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.
- ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం.
- గుండ్రేవుల, వేదవతిని పూర్తి ● ఓర్వకల్లును ఇండస్ట్రీస్ హబ్ గా తీర్చిదిద్దుతాం.
- పత్తికొండలో టమోటో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తాం.
- ప్రతి ఇంటిపైన సోలార్. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా.
- జగన్ హయంలో రాయలసీమలో విధ్వంసం
- రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారు.అయినా బెదిరేది లేదు గాడిలో పెడతా.



కర్నూల్ ఆంధ్ర ప్రగతి:

గత ఎన్నికల్లో ప్రజలు గెలిపించిన 21 మంది ఎంపీలే రాష్ట్రానికి సంజీవని అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం పుచ్చకాయకొండ గ్రామంలో మంగళవారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని గుర్తు చేశారు. ఒకటో తేదీన అధికారులు మీ ఇంటికొచ్చి పింఛను ఇస్తున్నారని వెల్లడించారు. ఈ ప్రక్రియ ఇకపై కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉద్యోగులకు జీతాలు సరిగా వచ్చేవి కావని.. జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదని.. ఇకపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారని.. తాము పెట్టుబడులు తీసుకువస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. **మిగతాది 2లో...**

## లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు నిలిపివేత

తదుపరి విచారణ అనంతరం సిట్ దర్యాప్తు కొనసాగుతుందన్న డీజీపీ



తిరుమల ఆంధ్ర ప్రగతి

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం సిట్ దర్యాప్తునకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత మూడ్రోజులుగా సిట్ సభ్యులు తిరుపతిలో మకాం వేసి ముమ్మరంగా దర్యాప్తు కొనసాగించారు. అయితే నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం తరఫు న్యాయవాదులు చేసిన సూచనతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సుప్రీంకోర్టులో తదుపరి విచారణ (అక్టోబరు 3) అనంతరం, అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా సిట్ విచారణ మళ్లీ కొనసాగుతుందని డీజీపీ వివరించారు.

## నూతన మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభం

: ఏపీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్

ఏపీలో కొత్త మద్యం విధానం అమలుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు

అక్టోబరు 12 నుంచి నూతన మద్యం పాలసీ అమలు!



## రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు

తిరుమల లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందన

అధికారులతో సమీక్ష తర్వాతే మాట్లాడి ఉంటారని వ్యాఖ్య

వారధి కార్యక్రమం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అన్న పురందేశ్వరి



## కేంద్రం వరద సాయం...

- ఏపీకి రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416 కోట్లు విడుదల
- 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు రూ.5,858 కోట్లు విడుదల
- అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,432 కోట్లు విడుదల
- తక్షణ సాయంగా నిధులు మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ



## తిరుమల కొండపైకి పవన్ కల్యాణ్...

అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి బయల్దేరిన పవన్ కల్యాణ్...

అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన పవన్ కల్యాణ్

పవన్ రాకతో అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు


తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించనున్న డిప్యూటీ సీఎం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. జనసేన శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఆయన రేపు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసి, కాలినడకన మెట్ల మార్గంలో తిరుమల బయల్దేరారు. పవన్ వెంట ఆయన మిత్రుడు , ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కూడా ఉన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో, అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం తెరపైకి వచ్చిన నేపథ్యంలో, పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆయన రేపు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని, తన ప్రాయశ్చిత్త దీక్షను విరమించనున్నారు. ఇక ఎల్లుండి సాయంత్రం తిరుపతిలో పవన్ కల్యాణ్ వారాహి సభను నిర్వహించనున్నారు.కాగా కోర్టు వ్యాఖ్యలపై మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. సీఎం చంద్రబాబు తన వద్ద ఉన్న సమాచారాన్ని మాత్రమే తెలిపారని.. గత ఐదేళ్లలో అనేక తప్పిదాలు జరిగాయని, ప్రభుత్వం అన్ని కోణాల్లో విచారణ జరుపుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే తాను చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కేవలం లడ్డు కోసం కాదని చెప్పుకొచ్చారు. లడ్డూ వివాదం కేవలం ట్రిగ్గర్ మాత్రమే అని.. రాష్ట్రంలో కొన్నేళ్లుగా 219 ఆలయాలను ధ్వంసం చేశారని..రామతీర్థంలో రాముడి తల నరికారని గుర్తు చేశారు. తాను చేస్తుందన్నది కేవలం ప్రాయశ్చిత్త దీక్ష మాత్రమే కాదని.. శాశ్వత పరిష్కారం కోరుతూ చేపట్టిన దీక్ష అని.. సనాతన పరిరక్షణ బోర్డు ఉండాలని కోరుకుంటున్నామని చెప్పుకొచ్చారు. అలాగే తిరుమల లడ్డూ వ్యవహారం సుప్రీంకోర్టులో విచారణలో ఉంది. కోర్టు పరిధిలో ఉన్న వ్యవహారంపై ఎక్కువ మాట్లాడను అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ

హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి,అక్టోబర్1ఆంధ్ర ప్రగతి:

ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రకటించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక పక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక పక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు. 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ (సివిల్)- 3580, కానిస్టేబుల్ -2520 పోస్టుల భర్తీకి సంబంధించిన పక్రియ వాయిదా పడింది. కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని, తద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో
# మాజీ ఉపరాష్ట్రపతి తో నిమ్మరాజు





ఆంధ్ర ప్రగతి గుంటూరు అక్టోబర్ 01:
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రముఖ తత్వవేత్త ఆచార్య శ్రీ కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకలు సోమ, మంగళవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ను సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి అనేకానేక వార్తా కథనాలు రాయడం తన అదృష్టం గా చెప్పారు. ఇక్కడ పనిచేసిన పలువురు గురుదేవులు, అలాగే చదివిన విద్యార్థులతో నేటికీ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నిమ్మరాజు తెలిపారు. పర్యావరణ విభాగంలో గురుదేవునిగా పనిచేస్తున్న తన మిత్రుడు డాక్టర్ శశిధర్ ను నాయుడుకు పరిచయం చేశారు. 1988లో నాటి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆచార్య నాగార్జున యూనివర్సిటీని సందర్శించారు వీరి పర్యటనలో నాటి విసి శ్రీ జివి జగన్నాథరాజు, ఐఏఎస్ అధికారి శ్రీ సతీష్ చంద్ర, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు (ఆంధ్రపత్రిక) పాల్గొనడం జరిగింది.

## నూతన మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభం

అమరావతి,అక్టోబర్1ఆంధ్ర ప్రగతి:
ఏపీలో అక్టోబరు 12 నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో, ఏపీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ వివరాలు తెలిపారు. రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు. ఈ కొత్త మద్యం పాలసీ 2026 సెప్టెంబరు 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. ఎంఆర్ పీ ధరల కంటే ఎక్కువ రేటుకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్మిట్ రూమ్ లు, బెల్ట్ షాపులకు అనుమతి లేదని నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. మద్యం షాపులపై నిరంతర నిఘా ఉంటుందని పేర్కొన్నారు. స్కూళ్లు, ఆలయాలకు 100 మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వబోమని వెల్లడించారు. మద్యం లైసెన్స్ దక్కించుకున్న వారు, దుకాణంలో రెండు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. నూతనంగా ఏర్పాటయ్యే మద్యం దుకాణాల్లో నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో ఉంటాయని కమిషనర్ వివరించారు. ఈ నెల 12 నుంచి నూతన మద్యం విధానం అమలుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కొత్త విధానం అమల్లోకి వచ్చే వరకు పాత విధానమే అమల్లో ఉంటుందని అన్నారు. ప్రస్తుతం మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి న్యాయం చేయాలనే దిశగా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఇక, కొత్త మద్యం విధానం వల్ల సిండికేట్ అయ్యే అవకాశం ఉండదని నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. 2017లో ఒక మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు సగటున 18 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పుడు అంతకంటే ఎక్కువే రావొచ్చని అభిప్రాయపడ్డారు.

# గ్రీన్ ఎనర్జీ హబ్ గా రాయలసీమ

(మొదటి పేజీ తరువాయి)
గత ఐదేళ్లలో అధికార యంత్రాంగం నిర్వీర్యం అయిందన్నారు. జగన్ వెళ్తూ.. వెళ్తూ రాష్ట్ర ఖజానా ఖాళీ చేశారంటూ ఫైర్ అయ్యారు. 10 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ఇందుకు ప్రతినెల లక్ష కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. 22ఏ పేరుతో భూములు దోచుకున్నారు. మీరు గెలిపించిన 21 మంది ఎంపీలే నేడు మన రాష్ట్రానికి సంజీవనిలా మారారు. వాళ్లు లేకుంటేఎంత కష్టపడినా ఉపయోగం ఉండేది కాదన్నారు.గత వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూములన్నీ దోచుకున్నారని, పాసు పుస్తకాల మీద కూడా వారి బొమ్మలు వేసుకున్నారని మండిపడ్డారు. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ఆ భూములపై త్వరలోనే సర్వే చేస్తామన్నారు. జీఎఎస్‌తో మీ ప్రజల భూములు వారికి అప్పగిస్తామన్నారు.గతంలో ఉన్న నాసిరకం మద్యాన్ని కాదని మెరుగైన మద్యం పాలసీ తీసుకొచ్చామన్నారు. కొత్త మద్య విధానంతో శెట్టిబలిజ, ఈడిగ , గౌడలకు 10శాతం రిజర్వేషన్లుకల్పిస్తామన్నారు. రూ.100 కోట్లతో మద్యం మాన్పించే కార్యక్రమం చేపడతామని మహిళలకు హామీ ఇచ్చారు. భర్తలకు మద్యం మాన్పించే బాధ్యత భార్యలదేనన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ పంపిణీని దీపావళి రోజుప్రారంభించనున్నట్లు చెప్పారు.. కర్నూలులోహైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్నారు.త్వరలోనే కర్నూలు నుంచి బళ్లారికి జాతీయ రహదారి తెస్తామని సీఎం రాయలసీమ ప్రజలకు హామీ ఇచ్చారు.రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలనది నా లక్ష్యమని పేర్కొన్నారు. 2047నాటికి ఏపీని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా పాలన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు.. చెట్లు కొట్టేసేవారు..సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది..ఇప్పుడు అలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రజలందరి సమక్షంలో మీటింగ్ జరుపుకునే స్వేచ్ఛ వచ్చిందని చెప్పుకొచ్చారు.

## కేంద్రం వరద సాయం...

అమరావతి,అక్టోబర్1ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా వరద ప్రభావిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. మొత్తం 14 రాష్ట్రాలకు రూ.5,858.60 కోట్ల నిధులను విడుదల చేసింది. తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లను విడుదల చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,432 కోట్లను ఇచ్చింది.గుజరాత్‌కు రూ.600 కోట్లు, కేరళకు రూ.145.60 కోట్లను కేటాయించింది. రాష్ట్ర విపత్తు నిధికి ఎన్డీఆర్ఎఫ్ నుంచి కేంద్రం వాటాగా ఈ మేరకు నిధులను విడుదల చేసింది.ఇటీవల భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఏపీ, తెలంగాణ, కేరళ సహా వరద ప్రభావిత రాష్ట్రాల్లో కేంద్ర బృందాలు పర్యటించాయి. వరదల వల్ల ఆయా రాష్ట్రాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ నివేదిక ఇచ్చాయి. దీంతో తక్షణ సాయంగా కేంద్ర హోంశాఖ నిధులను మంజూరు చేసింది.

# రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు

**తిరుమల లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందన**

**అధికారులతో సమీక్ష తర్వాతే మాట్లాడి ఉంటారని వ్యాఖ్య**


**వారధి కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అన్న పురందేశ్వరి**



అమరావతి,అక్టోబర్1ఆంధ్ర ప్రగతి:
తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందనే రిపోర్ట్ ఆధారంగానే... ఆ విషయాన్ని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పి ఉంటారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అధికారులతో సమీక్ష చేసి, నిర్ధారించుకున్న తర్వాతే ఆయన మాట్లాడి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని అన్నారు. మీరు ఎందుకు అలా మాట్లాడారు? అని ముఖ్యమంత్రిని అడిగే హక్కు కోర్టులకు ఉందా అనే విషయంపై అందరూ ఆలోచన చేయాలని చెప్పారు. విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పురందేశ్వరి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలను ఇస్తున్నారని పురందేశ్వరి చెప్పారు. భూ సమస్యలపై ఎక్కువ వినతి పత్రాలు వస్తున్నాయని... వాటిని జిల్లా కలెక్టర్లకు పంపిస్తున్నామని తెలిపారు. వారధి అనే కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందని చెప్పారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ

## నేడు (అక్టోబర్ 2) గాంధీ జయంతి



అమరావతి,అక్టోబర్1ఆంధ్ర ప్రగతి:
గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడిలాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయోద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్ధతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వంలో ఆది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడించడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే రంగంలోకి దిగారు. తనకంటూ ప్రత్యేకతను రూపొందించుకుని బలవంతుడైన శత్రువును బలహీనమైన వ్యక్తిగా కనిపిస్తూనే ఎదరించే సాహసం చేసాడు. దక్షిణాఫ్రికాలో రైలుబండిలో ఆయనకు ఎదురైన చేదు అనుభవం నుంచి, బ్రిటిష్ పాలనలో మనిషిగా, భారతీయుడిగా తనకు హక్కులు లేవని గుర్తించాడు. అంతే కాదు, భారతీయుడు కావడం వల్లనే తనకు మానవహక్కులు లేవని తెలుసుకున్నాడు. ఈ తెలివిడిని భారతదేశంలోని కులవ్యవస్థకు అన్వయించి చూడాలని ఆయన అనుకోలేదు. దర్బన్ నగరంలో ఫీనిక్స్ ఇంట్లో ఉన్నప్పుడు, అతిథి ఉపయోగించిన మరుగుదొడ్డి శుభ్రం చేయనందుకు భార్య కస్తూర్బాను చలిరాత్రిలో తెల్లవార్లూ ఇంటివెలుపల ఉంచి శిక్షించాడు గాంధీ. ఆమె ఆ శిక్షను ఎంతో నిష్ఠగా అనుభవించడం చూసి, ఆయనకు సహనం, అహింసల గొప్పతనం తెలిశాయని అంటాడు. భారతదేశంలో అప్పటికే ఉన్న విప్లవ ధోరణులను మినహాయించడానికే అహింసను ఒక ప్రధాన ప్రాతిపదికగా ఆయన తీసుకున్నారని అనుకోవాలి. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి చర్యలను అంగీకరించ లేదు. వారితో తనకు పొగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ విధానంతోనే దేశం స్వయంసమృద్ధం కావాలనే గాంధీజీ ఆకాంక్షకు అనుగుణంగా చాలాకాలం తర్వాత మనం వేసిన అడుగులు సత్ఫలితాలనిస్తున్నాయి. నేడు ప్రజల్లోనూ స్వదేశీపై అవగాహన పెరుగు తుండటం ఎంతో హర్షణీయం. మన గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలి. ఈ బృహత్ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 'పరిశుభ్ర భారతం' (స్వచ్ఛ భారత్) వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల గ్రామాలు, నగరాలు శుభ్రంగా తయారవుతున్నాయి. గ్రామీణ సంస్కరణల్లో పరిశుభ్రతకు స్థానం లేకపోతే మన గ్రామాలు చెత్తబుట్టల్లా మిగిలిపోతాయని గాంధీ చెప్పేవారు. గ్రామీణ పరిశుభ్రత ప్రజాజీవనంలో అవిభాజ్యం. ఇది అవసరమేగానీ, ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టం. ఇందుకోసం మనం కఠోరంగా శ్రమించడమే గాక అపరిశుభ్రత నడుమ జీవించే మన చిరకాల అలవాటును త్యజించి తీరాలి. ఇక పల్లెల తరహాలోనే పట్టణాల పరిశుభ్రత గురించి కూడా గాంధీజీ ఆలోచించేవారు. ఈ విషయంలో నగరాల పరిశుభ్రతకు పవిత్రతను ఆపాదించే పాశ్చాత్య దేశాల నుంచి మనం నేర్చుకోవచ్చునని, ఆయన చెప్పేవారు. ఈ విధానాన్ని మనమింకా అలవరచుకోవాల్సి ఉంది. గాంధీజీ ప్రబోధాలు అజరామరం. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరీక్షించి నిర్ధారించుకున్న తర్వాతే జాతిపిత వాటిని బోధించడం ఇందుకు కారణం. స్థల,కాలాలతో నిమిత్తం లేకుండా ఆయన ప్రబోధాలు నిత్యం అనుసరణీయాలు. ఆ మేరకు గాంధీమార్గం అత్యుత్తమం.. అత్యంత శాశ్వతమని ప్రపంచం గ్రహిస్తోంది.యుద్ధాలు జరుగుతున్నకాలం. బాంబులతో జనాలను లేకుండా చేస్తున్న రోజులు. బాంబు దాడులతో దేశాలన్నీ అతలాకుతలం అవుతున్నాయి. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధాల ప్రభావశీలత ఎంతటిదో నేడు ప్రపంచమంతటా రుజువైంది. సముద్రమంతటి విశాలమైన ఆయన ఆలోచనా దృక్పథం సాయంతో విశ్వ జనావళి తమ గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా ఆయన చూపించిన మార్గం ఇప్పటికి అనుసరణీయం. గ్రామాల సముద్ధరణ గురించి 1946లో 'హరిజన సేవక్' పత్రికలో రాసిన వ్యాసంలో-, 'గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి కళలు, హస్తకళా ప్రావీణ్య ఉండాలంటే.. వారి ఉత్పత్తులకు ఆయా గ్రామాల వెలుపల కూడా జనాదరణ ఉండాలి' అని వివరించారు. ఒకవైపు స్వాతంత్ర్యం కోసం అహింసాయుత పోరాటం కొనసాగిస్తూనే... మరోవైపు అసంఘటితంగా ఉన్న భారతీయ సమాజ నిర్మాణాన్ని సంఘటితం చేయడం కోసం వినూత్న కార్యక్రమాలకు రూపుదిద్దేవారు. మెరుగైన సమాజ నిర్మాణంలో విద్య ప్రధాన పాత్ర పోషించగలదని గాంధీజీ విశ్వసించారు. అంతేకాకుండా 1917లో చంపారన్ సత్యాగ్రహం సందర్భంగా 'బర్హర్వా లఖన్‌సేన్'లో తొలి ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. విద్యకు గల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ 1937 మే 8వ తేదీన 'హరిజన్'లో ఒక వ్యాసం రాశారు. 'మానవుడంటే నిండు మేధస్సు గానీ, -స్థూలశరీరం గానీ కాదు. హృదయం లేదా ఆత్మ కాదు. ఓ సంపూర్ణ మానవ సృష్టి జరగాలంటే వీటన్నిటితో కూడిన సముచిత, సుస్థిర సమ్మేళనం అవసరం. విద్యలోని అసలైన ఉద్దేశం ఇదే' అని విశదీకరించారు.

# ఓటర్ల సవరణకు సంబంధించి పెండింగ్ లో దరఖాస్తులను పూర్తి చేయండి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 01: ఓటర్ల సవరణకు స్వీకరించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తన కార్యాలయం నుండి ఓటర్ల సవరణ ప్రక్రియ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఓటర్ల ఇంటింటి సర్వే ప్రక్రియ 99.07 శాతం పూర్తయిందని వివిధ ఫారంలకు సంబంధించి 4,488 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 10, నంద్యాల నియోజకవర్గంలో 5 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు 25,వేల చెక్కును అందజేసిన డాక్టర్ పెసల అశోక్ కుమార్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నంద్యాల టౌన్ అక్టోబర్ 01: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల జాబిల్లి చిన్న పిల్లల హాస్పిటల్ డాక్టర్ పెసల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 25,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి అందజేశారు ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 25,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం మంత్రి ఫరూక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది
ఈ కార్యక్రమంలో 12 వ వార్డు కౌన్సిలర్ కండె శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల జిల్లా వాసవి సేవా దళ్ అధ్యక్షుడు బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, డాక్టర్ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమం

**-టిడిపి ముఖ్య నాయకులతో సమావేశమైన ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్01 : టీడీపీ సభ్యత్వ నమోదు , పునరుద్ధరణ కార్యక్రమ కార్యచరణ ఈరోజు నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ముఖ్య కార్యకర్తలు (కౌన్సిలర్లు , యూనిట్ ఇంచార్జ్ , క్లస్టర్ ఇంచార్జ్ , వార్డు ఇంచార్జ్ ) లతో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు అనేది ఒక గుర్తింపు మాత్రమే కాదని తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని తెలుగు జాతి అభ్యున్నతి కోసం పాటుపడిన తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవడం అనేది గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు . సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు ఏదైన అనుకోని సంఘటన జరిగినపుడు రూ.2లక్షల ఆర్థిక భరోసా కల్పించడం దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా నిర్ణయం తీసుకోలేదన్నారు . సభ్యత్వం అందరూ నమోదు చేసుకుని రాష్ట్రంలోనే నంద్యాలను మొదటి స్థానంలో నిలపాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున , శ్రీదేవి , జైనాభి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ , సభ అధ్యక్షులు గోవిందు నాయుడు మరియు వార్డు , గ్రామ ఇంచార్జ్ , క్లస్టర్లు , యూనిట్ ఇంచార్జ్ , టిడిపి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# సత్య ధర్మాలకు ఆశ్రయమైనవాడు శ్రీరాముడు

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-మారెళ్ళలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 01: సత్యము, ధర్మము ఎవరు పాటిస్తారో వారిని మానవులే కాదు పశుపక్ష్యాదులు, సమస్త జీవకోటి కూడా ఆశ్రయించి ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తుగ్గలి మండలం, మారెళ్ళ గ్రామంలోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. మొదటి రోజు ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు శ్రీమద్రామాయణంలోని ఆదర్శ జీవన విలువల గురించి వివరించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణావతమ్మ, సలహాదారులు యర్రం సుధాకర రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, తలారి అంజి, మాజి ఎంపిటిసి ఈడిగ వెంకట రాముడు, భజన మండలి అధ్యక్షులు చాకలి పెద్దయ్య, నక్క శివశంకర్, మంకె.లింగన్న, వై.కౌలుట్ల, పి.రామాంజనేయులు, తలారి లక్ష్మీ నారాయణ, సుధాకర్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ ఇ.ధృవమూర్తి, యం.పెద్దయ్య, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేస్తాం

**జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 01: నంద్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటైన రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సంస్థ ప్రెసిడెంట్ రాజకుమారి గణియా అన్నారు. మంగళవారం రామకృష్ణ పిజి కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, కోఆర్డినేటర్స్ హేమంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఎన్సిసి కమాండెంట్ అరవింద్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల ఆధ్వర్యంలో రక్తదాన రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా వుందని... రెడ్ క్రాస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను ఆమె కొనియాడారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల 60 మంది విద్యార్థులు రక్తదానం చేయడం అందరికీ స్ఫూర్తిదాయకం కావాలన్నారు.రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇంకా బ్లడ్ స్టోరేజ్ సెంటర్స్, బ్లడ్ సెంటర్, సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్, డిజాస్టర్ (ప్రకృతి వైపరిత్య) శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా కళాశాల సిబ్బంది విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందు ఉంటారని రెడ్ క్రాస్ సంస్థకు ఎల్లవేళలా సహకరిస్తామని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ తరపున సూర్య మౌళి, ఆయుష్ యోగ సెంటర్, ప్రభాత్ కళాశాల, రామకృష్ణ కళాశాల ,బేతంచెర్ల లైఫ్ యువనేత్ర, ఆర్పి ఇన్ఫ్రా పెట్రోల్ బంక్, గ్రీన్ కోర్ ఎనర్జీ సంస్థ ,ఆళ్లగడ్డ పోలీస్ శాఖ, కోవెల కుంట్ల జ్యోతి సీబీఎస్సీ స్కూలు, నంద్యాల బార్ అసోసియేషన్, సిఐటియు ఆఫీస్, బనగానపల్లె, బండి ఆత్మకూరు, సంజామలకు చెందిన పలు సంస్థలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. అంతకుముందు కోవెలకుంట్ల జ్యోతి సీబీఎస్ఈ స్కూల్, రామకృష్ణ విద్యా సంస్థల విద్యార్థులు, మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రక్తదానంపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ మేనేజర్ ప్రగతి రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్, ట్రెజరర్ నాగేశ్వరావు కార్యవర్గ సభ్యులు మద్దులేటి, నాగ సురేంద్ర, యాకుబ్, ఉస్మాన్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో పాటు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.!

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-సాయంత్రం 6 గంటల సమయానికి జిల్లాలో 97.47 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 01: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మొత్తాలను ఉదయం 6 గంటలకే లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 12 వార్డు ఖలీల్ టాకీస్ పక్క సందులో నాలుగో నెల ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖునే పింఛన్ ను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫించన్ దారులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతు చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్తోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. వందరోజుల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
నంద్యాల పట్టణం లోని ఎస్బిఐ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందజేశారు. సాయంత్రం 6 గంటల సమయానికి జిల్లాలో 2,12,712 మందికి పింఛన్ పంపిణీ చేసి 97.47 శాతం పెన్షన్లను పంపిణీ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ లో రక్తదాన శిబిరం

**-రక్తదానం చేసిన గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు**




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ అక్టోబర్ 01: మంగళవారం జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ సహకారంతో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావల్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, మౌలాలిరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించి తద్వారా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణం కాపాడడానికి మనకు గొప్ప అవకాశం దొరికినట్టుగా భావించాలని అన్నారు. ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, ఆపరేషన్లు చేసే సమయంలో రక్తం ఎక్కించాల్సిన అవసరం ఏర్పడుతుందని, ఆ పరిస్థితిలో సమయానికి రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుందని అన్నారు. యువత ముఖ్యంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి రక్తదానం చేసిన రక్త దాతలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సభ్యులు మేడం చంద్రశేఖర్, విజయ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి సద్దాం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అధిక సంఖ్యలో బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని జయించండి.

## డా. ఆరిఫా బాను

**ఆంధ్ర ప్రగతి
నంద్యాల టౌన్ అక్టోబర్ 01:**

నేటి యుతవతరం మానసిక ఒత్తిడి జయించాలని, అన్నిటి కంటే దృఢమైన మానసిక ఆరోగ్యం కలిగిఉండాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డా. ఆరిఫా బాను సూచించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని నేషనల్ విద్యా సంస్థలలో నంద్యాల ముస్లీం జెఎసి అధ్వర్యంలో " సైబర్ భద్రతా, ఆత్మహత్యల నివారణ" అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదసస్సులో నంద్యాల జెఎసి కన్వినర్ మౌలానా అబ్దుల్లా, గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్, డా. ఆరిఫా బాను, డా. మహమ్మద్ రఫీ, డా. జఫరుల్లా, నంద్యాల టూ ఎస్ ఐ సురేష్, నేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ఖాన్, నంద్యాల సైబర్ టీం సభ్యులు రాఘవేంద్ర, ఈశ్వర్, అబ్దుల్ బిన్ లైస్, నంద్యాల జెఎసి నేతలు మార్కెట్ అర్షద్, అక్బర్, రసూల్. తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సులో భాగంగా మానసిక వైద్య నిపుణురాలు డా. ఆరిఫా బాను మాట్లడుతూ.., ప్రజలు



మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మానసిక నారోగ్యంతో బాధపడుతున్న వారిని దెయ్యం పట్టిందని చెబుతూ వారికి నాటు వైద్యం పేరుతొ మరింత అనారోగ్యానికి గురిచేస్తున్నట్టే అని ఆమె పేర్కొన్నారు. మానసిక వ్యాధులకు ఇప్పుడు ఎన్నో రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు. అనుకోని సమయాల్లో కొందరు విచిత్రంగా ప్రవర్తించడం అంటే,,, వారికి దెయ్యం పట్టిదని అర్థం చేసుకోవడం తప్పన్నారు. అదొక మానసిక వ్యాధి అని డా. అరిఫా బాను చెప్పారు. ఇటువంటి వారిని గుర్తించి మానసిక వైద్యం తీసుకుంటే సమస్య నుంచి త్వరగా బయటపడతారని ఆమె చెప్పారు. ఇంటిలో లేదా, బయట ఏ సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని, ఇందుకు శారిక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం ఎంతో అవసరం అన్నారు. ఏ సమస్య వచ్చిన కుటుంబ సభ్యులకు లేదా మిత్రులతో పంచుకోవాలని దీంతో ఒత్తిడి నుంచి బయట పడటమే కాకుండా మానసిక ప్రశాంతతను పొందవచ్చని డా. ఆరిఫా బాను తెలిపారు. యువత ఆన్ లైన్ గేమ్స్, ఆప్స్ పట్ల అప్రమతంగా ఉండాలని, గేమ్స్ కంటే జీవితం ఎంతో విలువైనదని డా. ఆరిఫా బాను యువతకు స్పష్టం చేశారు.

అనంతరం, నంద్యాల టూ టౌన్ ఎస్ ఐ సురేష్ మాట్లడుతూ.. మన మొబైల్స్ ఫోన్స్లో ఏ కొత్త లింక్ వచ్చిన క్లిక్ చేస్తే.. కష్టాలే అనీ సమస్యలో పడినట్టే అన్నారు. నేడు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానం మంచి కోసం ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఎవరు కుడా తమ ఓటిపి, పాస్వర్డ్స్, తదితర విషయాలను ఎవరికి చెప్పకపోవడం మంచిదన్నారు. మీరు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నట్టు అయితే వెంటనే 1930 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ సురేష్ చెప్పారు. కొత్తగా సైబర్ నేరగాళ్ళు ప్రభుత్వ పథకాల పై కూడా దృష్టి పెట్టారని ఆయన చెప్పారు. ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు మీరు అర్హులు అయ్యారని చెప్పి వస్తున్నా ఫోన్ కాల్, మెసేజస్ ను ఎలాంటి పరిస్తితుల్లో నమ్మవద్దని, గుర్తు తెలియని లింక్స్ పై క్లిక్ చెయ్యవద్దని ఎస్ ఐ సురేష్ సూచించారు. ఈ అవగాహనా సదస్సులో భాగంగా సైబర్ క్రైమ్ టీం సభ్యులు రాఘవేంద్ర, ఈశ్వర్ సోషల్ మీడియా, సైబర్ క్రైమ్స్ పై అవగాహనా కల్పించారు. కార్యక్రమం అనంతరం, సదస్సుకు హాజరైన అతిధులకు నంద్యాల ముస్లీం జెఎసి నేతలు ఘనంగా సన్మానించి, మోమెంటోస్ ను అందజేశారు.

# విశాఖ స్టీల్ ప్రైవేటికరణ ఆపేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 01: ఈ దీక్షల్లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ,పిడి ఎస్ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పవన్,రాంబాబు, ఏఐఎస్ఎఫ్జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ



కార్యదర్శులు ఎర్రిస్వామి, ఉదయ్, నాయకులు ప్రదీప్, రంజిత్, సురేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా,జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, సహాయ కార్యదర్శి హరి వర్ధన్, నాయకులు ఇనాయతుల్లా, సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మధు, భాస్కర్, రవి, పిడిఎస్యునాయకులు గిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ , పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు , ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్,విశాఖ ఉక్కు రక్షణ కోసం రిలే దీక్షలు- విద్యార్థి యువజన సంఘాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించాలని సైల్ లో కలపాలని కోరుతూ విద్యార్థి యువజన 32 మంది విద్యార్థుల త్యాగాల ఫలితంగా, వందలాదిమంది వామపక్ష ఎమ్మెల్యేల రాజీనామాలతో, వేలాదిమంది రైతుల యొక్క త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తామని చెబుతూనే స్వరములో మార్పు చేసి నష్టాలు వస్తే ఎన్ని రోజులని భరిస్తారు అని మాట మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని స్టైల్ లో కలుపుతామని ప్రకటన చేస్తూనే రాత్రికి రాత్రి 4000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దేనికి సాంకేతం అని ప్రశ్నించారు. వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించి, శాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తే ప్రజాగ్రహానికి లోన్ కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 01: మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం 3వ తేదీ నుంచి జరిగే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు రావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని ఆలయ ఈఓ ఎన్. శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు.



మంగళవారం వేల్పనూరులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,ఈఓ శేష వస్త్రంతో సత్కరించి, వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య , ఆహ్వాన పత్రికను అందజేసారు. దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈఓ వెంట ఆలయ ఏఈవో మధు, వేద పండితులు రవిశంకర అవదాని, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పగించాలి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 01:

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని , హిందూ దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పజెప్పాలని , అన్యమత ఉద్యోగస్తులను దేవాలయ విధుల నుండి తొలగించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ అన్ని ధార్మిక , వ్యాపార , కుల సంఘాలను కలుపుతూ సోమవారం ఉదయం భారీనిరసన ర్యాలీ చేపట్టినది. ఈ నిరసన ర్యాలీ లో పట్టణంలోని పలు కుల సంఘాల నాయకులు బోయ పులి కొండన్న , గిద్దలూరు మధు సాయి , విజయ చంద్రుడు , గంజి వెంకటేశ్వర్లు మరియు ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్ర మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్త నిరసన ఉద్యమంలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమాన్ని లక్ష్య సాధన దిశగా తీసుకెళ్లే వరకు విశ్రమించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల లోగో, ఆవిష్కరణ

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబరు01: విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాల లోగో ఆవిష్కరించారు మంగళవారం నందికొట్కూరు పట్టణంలో వైష్ణవి జూనియర్ డిగ్రీ కళాశాల అధినేత రవీంద్రబాబు మాజీ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ నాయుడు, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .ఎం .డి .రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు కె . నాగరాజు విష్కరించారు. నందికొట్కూరు పట్టణంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పటేల్ సర్కిల్ వద్ద 300 మంది విద్యార్థి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 అక్టోబర్ లో ఏర్పడిన పిడి ఎస్ యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను పిడి ఎస్ యు నిర్వహించింది. ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు బౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వరహాలు, రంగవల్లి, నీలం రామచంద్రా రెడ్డి వంటి నేతలను రాజ్యం, మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి. ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించినా విద్యార్దులు మరింత ఉత్తేజంతో పనిచేసారు. ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ, నక్సల్ బరి మరియు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ, పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్యమాల వైపు అడుగులు వేసారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానం లేని చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలను సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమ పథకాలు ప్రచారానికే.!

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబరు01: రాష్ట్రంలో మంచి వ్యవసాయ ఫలసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయడంలో ప్రభుత్వం ఉదాశీనత వైఖరి పనికి రాదని,అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. నంద్యాల జిల్లాలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిరివెళ్లా మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా హార్టికల్చర్ హబ్గా రూపాంతరం చెందిన రాయలసీమ జిల్లాల్లో చీడ పీడలకు శాశ్విత పరిష్కారం లేదని సేంద్రియ సాగు, నీటి వనరులు, భూసారం, మంచి దిగుబడిపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమలో వాణిజ్య పంటలైన చీనీ, బొప్పాయి, దానిమ్మ, జామ, అరటి, సపోటా, కళింగర, దోస విస్తారంగా పండిస్తున్నా మూడు సంవత్సరాల కిందట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధు క్రాంతి పథకం భ్రాంతిగా మిగిలిపోయిందన్నారు. తేనెటీగల పెంపకంతో ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని ఇందుకు భారీ పెట్టుబడులు అవసరం లేదని నిర్వహణకు ఎక్కువ శ్రమించాల్సిన అవసరం లేదని తేనె పరిశ్రమ వ్యవసాయ పనులకు ఆటంకం లేకపోయినా విరామ సమయంలో చేసుకోవచ్చునని సొంత భూమి ఉండాల్సిన అవసరం లేకపోయినా పెంచే ప్రదేశం చుట్టూ పూలు, పండ్ల తోటలుంటే చాలని తేనెటీగల పెంపకంపై ఆసక్తి ఉన్న వారికి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ట్రైనింగ్ ఇవ్వాల్సిన అధికారులు అది మా పరిధిలోకి రాదు. మీరు ఎంటమాలజీ అధికారిని సంప్రదించండి, లేకపోతే స్థానిక హార్టికల్చర్ అధికారిని సంప్రదించండి కాలయాపన చేస్తున్నారే తప్ప రెండు సంవత్సరాల క్రితం సమర్పించిన దస్త్రాలకు సంబంధించి ఇంతరవకు అతీగతీ లేదు. ఈ సంవత్సరానికి మీకు రాయితీ రాదు. మీరు మళ్ళీ మూడు నెలల తరువాత కలవండి అని సెలవిస్తు చల్లగా జారుకుంటున్నారని వారు ఆరోపించారు.

ఇక సంవత్సరం పొడువునా ఉండే నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం చిన్నకారు రైతులు ఒక్కరూ లబ్ధి పొందలేదని ఈ పథకం అధికార పార్టీ నాయకులకు, దళారులకు భోజ్యంగా తయారైందన్నారు. జిల్లాల్లో ఎవరెవరు లబ్ధి పొందారో బ్యాంకర్లు తెలియజేస్తే పథకం ఎంత లోపభూయిష్టంగా ఉందో ఇట్లే తెలుస్తుందన్నారు. కరువు జిల్లాల్లో శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు



చేయడంలో పూర్తిగా విఫలమైనారు. నాబార్డు ద్వారా సన్నకారు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా తుంగలో తొక్కారు. జిల్లా కేంద్రంలో నాబార్డ్ ఆఫీసు ఎక్కడుందో తెలుసుకోవడం సామాన్య రైతులకు తీరని వ్యధగా మారిందన్నారు. రూ.ఐదు లక్షల బ్యాంకు లోన్ కోసం మూడు సంవత్సరాల ఐటి రిటర్న్స్, కోలాటరల్ సెక్యూరిటీ, లీగల్ ఒపీనియన్ అన్నీ సిద్ధం చేసుకుని లంచం ఇస్తే పని జరుగుతుంది. తప్ప సప్లై చైన్ మేనేజ్మెంట్ అద్వాన్నంగా ఉందన్నారు. మార్కెట్లలో దళారులదే పైచేయి. ఒక పక్క మార్కెట్లో బంగారం ధర ధగధగలాడుతోంది. మరోవైపు ఆ బంగారం ధరతో పోటీ పడి ఉల్లి ధర ఘాటెక్కుతోంది అయితే అందుకు భిన్నంగా టమాటా, మిర్చి రైతుల పరిస్థితి మాత్రం దయనీయంగా తయారైందన్నారు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా మిర్చి ధర రాక దిగాలు పడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది రాష్ట్రంలో పలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఈసారి టమాటా పంట ఎక్కువ దిగుబడి ఉంది. అయితే ప్రస్తుతం టమాట రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. మార్కెట్టుకు తీసుకువచ్చిన టమాటా ధర కిలో రెండు రూపాయలకు పడిపోవడంతో అక్కడక్కడ రైతులు రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రవాణా ఖర్చు విపరీతంగా పెరగడంతో సుదూర ప్రాంతాల్లో మార్కెట్కు సరుకు తరలించలేక పోతున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ధరల స్థిరీకరణ అనేది లేదు. మూడు సంవత్సరాలుగా వ్యవసాయ పనులు రెట్టింపు అయ్యాయి.

ఎంతో ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు ప్రారంభించిన కిసాన్ రైలు ఫోటో మ్యూజియంలో పెట్టుకోడానికి పనికొచ్చింది తప్ప ఏ ఒక్క రైతుకు పది పైసలు ఉపయోగం లేదని గ్రహించారు. కోల్డ్ స్టోరేజి యూనిట్లు, ప్యాకింగ్ యూనిట్లు, వేర్ హౌస్లు ఉత్పత్తి కులాలకు చెందిన రైతులకు ఒక్కటీ లేదన్నారు జిల్లాలో మోతుబారి రైతులకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి ఇచ్చారు తప్ప రైతుల సంక్షేమం పట్టలేదని వారు ఆరోపించారు. వాస్తవానికి తృణ ధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఒరిస్సా, చత్తీస్గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించే వారు, ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమైంది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న రైతులకు ఎంతమేరకు ఉపయోగపడుతుందో ఇట్లే తెలుస్తూనే ఉందని గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్ష చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే మార్కెట్ వ్యవస్థను గాడిలో పెట్టి సన్నకారు రైతులు తాము పండించిన పంట నిల్వ చేసుకోవడానికి సోలార్ కోల్డ్ స్టోరేజ్, వేర్ హౌస్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని దళారులు, బ్రోకర్ల నుంచి రైతులు నష్టపోకుండా సరుకు ఎక్కడికి రవాణా అవుతున్నది, వేలం పాటల్లో ఎవరు పాల్గొంటున్నారు, బ్రోకర్ కమిషన్ ఎంత? ధర ఎవరు నిర్ణయిస్తున్నారు? తరుగు ఎంత తీస్తున్నారు? అర్థం పర్థం లేని అన్ లోడింగ్ చార్జీలు డబుల్ సూట్తో రైతులు దిగాలు పడుతున్నారు. జాడే లేని పశుపోషణ, పాల వెల్లువ పథకాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.